



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం నవంబర్ 21 2025 | సంపుటి : 2 | సంచిక : 47 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



2 లో

## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

- 27మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- హాజరైన మోడీ,అమిత్ షా, చంద్రబాబు

**పాట్నా,నవంబర్ 20**

బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి.

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

## కేటీఆర్‌కు బిగ్ షాక్

### ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి


2 లో

**హైదరాబాద్,నవంబర్20 :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ. 54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.




# పెట్టుబడులకు

# హైదరాబాద్ వేదిక

### తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌లో రేవంత్

**హైదరాబాద్,నవంబర్ 20 :** పెట్టుబడులకు హైదరాబాద్ వేదికగా మారిందని, తాము పక్క రాష్ట్రాలతో కాకుండా దుబాయ్, సింగపూర్ లాంటి దేశాలతో పోటీ పడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా 6 రోజుల పాటు రెండు విడతలుగా జరిగే తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావ్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వివిధ రంగాల్లో దూసుకుని పోయేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణతో పాటు పాటు 8 ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 600 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో మొదటి దశ ఫెస్టివల్‌లో సినిమాలు, సాహిత్యం వంటి అంశాలపై సెమినార్లు, చర్చా గోష్టిలు, ప్రదర్శనలు ఉంటాయని, 25 నుంచి 27 వరకు సాగే 2వ విడతలో ఆరోగ్యం, సాంకేతికత వంటి అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. రోజూ 2వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 40 మంది పౌర పురస్కార విజేతలు కూడా దీనికి హాజరవుతారని గవర్నర్ కార్యాలయ కార్యదర్శి దాన కిశోర్ తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సాంస్కృతిక వారసత్వం ఇచ్చి పుచ్చుకోవడానికే కాదు ఒకరి ఉత్పత్తులు మరొకరు అమ్మడానికి, కొనడానికి దోహదం చేస్తుందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. సంస్కృతి, సహజ వనరుల పరంగా ఈశాన్య రాష్ట్రాలు ఎంతో గొప్పవని.. మన దేశం అతిథి దేవో భవ అంటే వారు అభివృద్ధి దేవో భవ అంటున్నారని తెలిపారు. సంక్షేమ ఫలాలు అందరికీ చేరడమే అసలైన అభివృద్ధి అన్నారు. తొలి రోజు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కళాకారులకు గవర్నర్ బహుమతులు అందజేశారు. మిజోరాం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.



## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

» పోచారం, అరికెపూడిలతో ముగింపు
» దానం, కడియంలకు మరోమారు నోటీసులు

**హైదరాబాద్,నవంబర్ 20 :** సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు.

2 లో



## కెటిఆర్‌పై రాజకీయ కక్షసాధింపు

- స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వం కుట్ర
- మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు వేముల, వినోద్

**హైదరాబాద్,నవంబర్20 :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

- డిసెంబర్ 11లోపు నోటిఫికేషన్‌కు ఛాన్స్
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,నవంబర్ 20 :**

2లో..


2లో..

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

- తిరుచానూరులో పద్మవాతి అమ్మవారి దర్శనం
- నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము

**తిరుమల,నవంబర్ 20 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.

### కెటిఆర్‌పై అక్రమ కేసులు

## రేవంత్ లక్ష్యం

- రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ


2 లో


**హైదరాబాద్,నవంబర్20 :** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం ప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు.

# 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

» బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు
» మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి

**హైదరాబాద్,నవంబర్ 20 :** కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు.


2లో..



## భార్యాపిల్లల హత్య కేసు

### నిందితుడికి ఉరిశిక్ష ఖరారు

వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

**వికారాబాద్,నవంబర్ 20 :** భార్య, పిల్లల్ని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది. వికారాబాద్ జిల్లాలో 2019లో ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేశాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. అయితే, ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా కోర్టు అతడికి ఉరిశిక్ష విధించింది.

మిగతాది 2లో

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

» గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం
» సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



**న్యూఢిల్లీ,నవంబర్20 :** గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది.

2లో..

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

రెండోవపేజీ తరువాయి

గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మ సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# కెటిఆర్‌పై రాజకీయ కక్షసాధింపు

రెండోవపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చినపుడు, ఎన్నికలు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ఫార్ములా ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచి తెలంగాణ రాష్టాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిందు కేటీఆర్. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకోవడం పొరపాటే. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూనే ఉంటాం. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది.. మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమాజంలో ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మండిపడ్డారు. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి అని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

రెండోవపేజీ తరువాయి

గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

రెండోవపేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ పక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి

చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న రిజర్వేషన్ల ప్రకారమే 27 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. భిక్కనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో రూ.92.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. స్వయం ఉపాధితోపాటు వ్యాపార రంగంలో మహిళలు రాణించాలని.. ఇందుకోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందన్నారు.

## భార్యాపిల్లల హత్య కేసు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు కేసును విచారించిన వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. భార్య, పిల్లలను చంపిన కేసులో నిందితుడికి కోర్టు ఉరి శిక్ష ఖరారు చేసింది. 2019లో భార్య, ఇద్దరు పిల్లలను ప్రవీణ్ అనే వ్యక్తి చంపాడు. భార్య, పిల్లల హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ప్రవీణెళి భార్య, పిల్లలను చంపాడని రుజువు కావడంతో కోర్టు ఉరిశిక్ష విధించింది. పోలీసుల సమాచారం ప్రకారం.. ప్రవీణ్ కుమార్(32) వృత్తిరీత్యా ప్రయివేటు ఉద్యోగి. వికారాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి నివాసం ఉండేవాడు. భార్య చాందినీకి వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఐదేండ్ల కుమార్తె ఇన్షిల్‌ను, తొమ్మిదేళ్ల కుమారుడు అయాన్ కూడా హతమార్చాడు. అయితే చాందిని ప్రవీణ్‌కు రెండో భార్య. కాగా కుమారుడు అయాన్ చాందినికి మొదటి భర్త సంతానం. ఇన్షిల్ మాత్రం ప్రవీణ్ కూతురే.
ఇక భార్య చాందిని మొబైల్‌లో సందేశాలు చూసి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడని దర్యాప్తులో బయటపడింది. ఈ క్రమంలోనే భార్యాపిల్లలను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే వారిని హత్య చేసిన అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు. నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది

## కల్తీ లడ్డూ వ్యవహారంలో సిట్ విచారణ

తిరుమల శ్రీవారు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సిట్ విచారణ పూర్తయింది. గురువారం నాడు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు దాదాపు ఏడు గంటలపాటు విచారించారు. కల్తీ నెయ్యి విషయంలో భిన్న కోణాల్లో వైవీ సుబ్బారెడ్డిని విచారించారు. సుబ్బారెడ్డి పీఏ అప్పన్న స్టేట్‌మెంట్‌తోపాటు టీటీడీ బోర్డ్ చైర్మన్ హోదాలో టెండర్ల నిబంధనల సడలింపుపైనా ప్రశ్నలు సంధించారు. ఈ విచారణ అనంతరం స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. మరోసారి అవసరమైతే విచారిస్తామని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని.. విచారణ చేపట్టింది. మధ్యాహ్నం భోజన విరామానికి ఆయనకు గంట సమయం ఇచ్చింది. అనంతరం మళ్లీ ఈ విచారణను కొనసాగించింది. దాదాపు 7 గంటలకు పైగా సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా గతంలో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న, టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులను విచారణలో భాగంగా వెల్లడించిన డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్ల ఆధారంగా ఈ విచారణను సిట్ అధికారులు చేపట్టారు. కాగా, సిట్ ప్రశ్నలతో సుబ్బారెడ్డి ఉక్కిరిబిక్కిరైనట్లు తెలుస్తోంది.

## 'ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త

ప్రతి కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా అధికార యంత్రాంగం పని చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సిఎం చంద్రబాబు లక్ష్యం మేరకు ఇంటికి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న ఆకాంక్షతో ఉన్నామని అన్నారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. గురువారం సచివాలయంలో పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జీఎంలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన, లక్ష్యాలకు క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. 'ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేసి, అవగాహన పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలను రిసీవ్ చేసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వాళ్లకు కావాల్సిన సహకారం అందించాలని సూచించారు. రుణ సదుపాయాలతో అనుమతుల విషయంలో అధికారులు అందుబాటులో ఉండి వివరించాలన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

## కెటిఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

## కేటీఆర్‌కు బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల లో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

రెండోవపేజీ తరువాయి

అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

## భగవద్గీత శ్లోకాల పోటీ






**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ శ్లోకాలు పోటీల్లో తృతీయ బహుమతి పొందిన నల్లూరి స్నేహిత. మేడిపల్లి పడమర ఉన్నత పాఠశాల..మార్గశిర శుద్ధ ఏకాదశి గీతాజయంతిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ తరపున భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు కోరుట్లలో జరిగిన సందర్భంగా నల్లూరి స్నేహిత జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి పడమర పదవ తరగతి విద్యార్థినికి తృతీయ బహుమతి వచ్చినది మరియు బాస శ్రీవల్లి, నిశ్వంతులకు ప్రోత్సాహ బహుమతులు వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్. నాగమణి ,శ్రీదేవి ,పద్మలత, నాగన్న ,జ్యోతి, భీమన్న, లక్ష్మి, సొప్పరి శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు నేర్పిన సొప్పరి శ్రీనివాస్ గారికి అభినందనలు మరియు పిల్లలను ప్రోత్సహించిన శ్రీ రామలింగేశ్వర భజన మండలి మేడిపల్లి వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ వైర్లు తాకి లారీ డ్రైవర్ మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ పోలీస్స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలో ఓ పరిశ్రమ వద్ద దారుణం చోటుచేసుకుంది. పరిశ్రమ వద్ద ఉన్న విద్యుత్ తీగలు లారీకి తగలడంతో, కరెంట్ షాక్ తో డ్రైవర్ హకీమ్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. హర్యానాకు చెందిన హకీమ్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ అనురాగ్ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ మూడో సంవత్సరం చదువుతున్న పూజిత (22) అనే విద్యార్థిని, మహబూబ్ నగర్ కు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని మనస్థాపంతో ఈ నెల 6న కాలేజీ బిల్డింగ్ 3వ అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్రగాయాలైన ఆమెను మొదట నీలిమ హాస్పిటల్ కు, అనంతరం నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. 14 రోజులుగా నిమ్స్ లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై గంజాయిపై కళాబృందం ప్రదర్శన




**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బీర్పూర్ పోలీస్ కళాబృందం సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించింది. ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, మోసపోతే 1930కి ఫిర్యాదు చేయాలని, గ్రామాలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామంలో సమస్యలుంటే పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.


## ఓటరు జాబితా సరిచూసుకోండి

### - ఎన్నికల సంఘం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీలు, వార్డు ఓటరు జాబితాలో తప్పులుంటే సవరించుకునేందుకు అవకాశం కల్పించింది. పొరపాట్ల సవరణకు ఈ ఒక్కరోజు మాత్రమే ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. 22న జిల్లా పంచాయతీ అధికారులు వాటిని పరిశీలించి పరిష్కరిస్తారని SEC పేర్కొంది. 23న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. tsec.gov.in లోకి వెళ్లి మీ పేరును చెక్ చేసుకొని తప్పులుంటే GP లో సంప్రదించాలి.

## ఐబొమ్మ వన్ ప్రత్యక్షం
## – కొత్త పైరసీ సైట్ ప్రత్యక్షం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో ఆన్లైన్లో మరో పైరసీ సైట్ 'ఐబొమ్మ వన్' ప్రత్యక్షమైంది. ఈ సైట్లో కొత్త సినిమాలు కనిపిస్తున్నాయి. ఏదైనా సినిమాపై క్లిక్ చేస్తే 'మూవీ రూల్జ్' అనే సైట్కు రీడైరెక్ట్ అవుతోంది. ఐబొమ్మ ఎకో సిస్టంలో 65 మిర్రర్ వెబ్సైట్లు ఉన్నాయని, అందులో ఐబొమ్మ వన్ను ప్రచారంలోకి తెచ్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూవీ రూల్జ్, తమిళ్ MV సైట్లపైనా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.ఈ కొత్త సైట్ గురించి పోలీసులు విచారణ ప్రారంభించారు.

## ఓబెడ్ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ శివారు పరిధిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అవుషాపూర్ కేపాల్ వద్ద వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న ఓబెడ్ ఫోమ్ ఫ్యాక్టరీలో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు రేగి దట్టమైన పొగలతో ఆకాశమంత ఆవరించింది. ప్రమాదాన్ని గమనించిన స్థానిక యువకులు పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది.

## బైక్ ను ఢీ కొట్టిన టాటా ఏస్
## – ఒకరు మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ లో టాటా ఏసీ వాహనం బైక్ ను ఢీకొనడంతో పవన్ (19), వెంకటరెడ్డి (20) అనే ఇద్దరు స్నేహితులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పవన్ (19) మృతి చెందాడు. పవన్ తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిషన్ భగీరథ లీకేజీ పనులు రేపటిలోగా పూర్తి



### - మెటుపల్లి మున్సిపల్ కమిషనర్

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో గురువారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించారు. రేపటిలోగా లీకేజీ పనులు పూర్తవుతాయని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ తెలిపారు. రేపు మధ్యాహ్నం లేదా ఎల్లుండి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సూపర్వైజర్ దినేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

## స్పామ్, ఫ్రాడ్ కాల్స్‌పై ట్రాయ్ ఉక్కుపాదం

### - 1600 నంబర్ సిరీస్‌తో మోసాలకు చెక్




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
దేశంలో పెరుగుతున్న స్పామ్, ఫ్రాడ్ కాల్స్‌ను అరికట్టేందుకు ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, భీమా సంస్థలు తమ సర్వీస్, లావాదేవీల కాల్స్ కోసం 1600తో మొదలయ్యే నంబర్ సిరీస్‌ను ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేసింది.

**- బ్యాంకులు జనవరి 1 నాటికి, ౨ పెద్ద NBFC లు, పేమెంట్స్ బ్యాంకులు ఫిబ్రవరి 1 నాటికి,**

**- మిగతా NBFC లు, సహకార బ్యాంకులు, RRB లు మార్చి 1 నాటికి..**

ఈ సిరీస్‌కు మారాల్సి ఉంది. ఈ చర్యతో వినియోగదారులకు మోసపూరిత కాల్స్ నుంచి రక్షణ లభించనుంది.

## సమూహ యువ సాహితోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి

**కరపత్రం ప్రతినిధి వీణవంక నవంబర్ 20**
ఈనెల 22వ తేదీ శనివారం రోజున వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, కోటి, హైదరాబాదులో జరిగే సమూహ యూత్ లిటరేచర్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణను వీణవంక మండల ఎస్సై ఆవుల తిరుపతి పోలీస్ స్టేషన్లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని యువ రచయితలు, కవులు కళాకారులు అందరు ఈ సాహిత్యోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు & కవి,గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ముఖ్య సలహాదారులు గాయకులు దరిపెల్లి మురళి, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి, మల్లేష్,రాయణవేణి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్లలో ఘనంగా గోదావరి మహా హారతి





**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
సుందిళ్ల గోదావరి నది తీరాన గురువారం రాత్రి నదిమాతల్లికి గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీ జలాల పూజనీయ పద్ధతి ఋగ్వేదం కాలంలో ఉండేదని ఆ పద్ధతిని ఆ పరంపరను తెలంగాణలో 2012 నుండి గోదావరి హారతి ఉత్సవ సమితి పునర్ ఇట్టి పరంపరను సకల జీవరాశికి జలమే ఆధారమన్నారు. ఇట్టి పరంపరను భావితరాలకు అందించాలని ఉద్దేశంతో లోకసమస్తాం సుఖినోభవంతు హిందూ ధర్మ వాచస్సును పాటిస్తూ లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సుందిళ్ల దేవాలయ ప్రధాన అర్చకులు జయంతి శర్మ గోదావరి మాతకు పూలు, పండ్లు, చీరె, సారె, పసుపు కుంకుమలతో నది పూజా కార్యక్రమాలు ముగించిన అనంతరం వేద మంత్రోచ్ఛరణలు పటిస్తుండగా నదిమ తల్లికి నక్షత్ర హారతి,పంచ హారతి కర్పూర హారతి ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కొర కొప్పుల సత్యనారాయణ సత్యవతి గౌడ్, గుండ రమేష్, కౌశికశర్మ, శ్యామల రవి, నందం భాగ్య, రాజేష్ మణిత, మోహన్, పుష్పలత, శ్రీనివాస్ సిబ్బంది మోహన్, లక్ష్మి, బాపు, నాగరాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న ప్రైవేట్ డ్రైవర్ కుటుంబానికి ఉద్యోగుల చేయూత



**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
గత నెలలో ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్లో కాలు విరిగి గాయపడి కరీంనగర్లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ పొందుతూ, కిడ్నీవ్యాధితో దయాలసిస్ పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితితో బాధపడుతున్న ఓసిపి-1 ప్రైవేట్ డ్రైవర్ వేగోళపు శ్రీనివాస్ కుటుంబానికి ఓసిపి-1 సీ-రిలే ఉద్యోగులు రూ.34,700, సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగులు రూ. 10,700 జమచేసి మొత్తం రూ. 45,400 లను వారి సతీమని లావణ్యకు గని మేనేజర్ రావుల పాపయ్య, సీ-రిలే షిఫ్ట్ ఇంచార్జ్ వినాయక్, సర్వే అధికారి ఫణింద్ర, సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతిరావు, ఉద్యోగుల సమక్షంలో ఓసీ1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు అందజేసి మానవత్వం చాటారు. గనిలో పనిచేస్తున్న డ్రైవర్ వేగోలపు శ్రీనివాస్ విషయం తెలుసుకున్న ఓసీ1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్ సూచనతో ప్రాజెక్టు ఉద్యోగులు వెంటనే స్పందించి తలా కొంచెం మొత్తం వసూలు చేసి కుటుంబానికి ఆసరాగా నిలిచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు. మిగతా ఉద్యోగులు కూడా స్పందించి కుటుంబానికి చేయూతనివ్వాలని కోరారు.

## వాకర్స్ అండ్ యోగా అధ్యక్షుడిగా కేశవులు

**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
8వ కాలని వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ సొసైటీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గురువారం అబ్దుల్ కలాం స్టేడియంలో వాకర్స్ అండ్ యోగ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రేషవేణి కేశవులు, ఉపాధ్యక్షులుగా పున్నం సంపత్, జనరల్ సెక్రెటరీగా గంధం సాంబశివరావు, జాయింట్ సెక్రెటరీగా రాపాల సారయ్య, కోశాధికారిగా బాధే శంకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తాళ్ళపెల్లి నారాయణ, కర్రె తిరుపతి, బీ. రాజానంద చారి ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కొంకట రాజయ్య, ముస్కే శ్రీనివాస్, యాదగిరి. తోపాటు సభ్యులని ఎన్నుకున్నారు

## సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా



### - పరిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట )**
సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేపట్టారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరై మాట్లాడుతూ... తల్లిప్రేమ, మాతృభూమి ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ కొనియాడారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. పారిశుధ్య కార్మికుల సేవలను ట్రస్టు సభ్యులు క్షుణ్ణంగా వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ట్రస్టు సభ్యులు చంద విశ్వనాథం, డాక్టర్ సత్యం, సావిత్రి, గన్ను ఉపేందర్, గన్ను సతీష్, చంద శివ కుమార్ లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 21 2025

# వ్యాపార సముదాయాలు చిరు వ్యాపారులకు ఉచితంగా ఇవ్వాలి

- దారి మైసమ్మ గుడిలను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలి
- ఈ నేల 25న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి
- రామగుండంలో బుల్డోజర్ పాలన సాగుతుంది
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 20:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల దుకణాల కుల్చి వారి జీవితాలను రోడ్డును పడేసారు... దారి మైసమ్మ గుడులను కుల్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసారు... గత రెండేళ్లుగా రామగుండం లో బుల్డోజర్ పాలన సాగుతుంది... సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరు వ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలని దినికి పూర్తి బాధ్యులైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఈ నేల 25 వ తేదినా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు.
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు.. ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందని అన్నారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు ఎన్నో ఎళ్లుగా ఇక్కడ దుకాణాలు పెట్టుకోని జీవిస్తున్నారని, కూల్చివేతలతో వారు అర్థికంగా నష్టపోయారని వారికి నష్ట పరిహారం అందించాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా 46 మైసమ్మ గుడులను కల్చివేసినా బాధ్యులపై కేసులు నమ్మెదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైసమ్మ గుడుల నిర్మాణం చేపడుతున్న వారు గుడులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులతో లీఖీత పూర్వకంగా రాసి ఇవ్వాలని అన్నారు. హిందుత్వ భావజాలంతో ముడిపడి ఉన్న మైసమ్మ దేవాలయాలు ఇబ్బందులు కలిగితే అల్లర్లు గొడువలు జరిగే అవకాశం ఉందన్నారు. చిరు వ్యాపారులకు సింగరేణి దుకణాల సముదాయంలో ఉచితంగా దుకణాలు అందించాలని, దారి మైసమ్మ గుడులను కుల్చివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు చెప్పారు. రామగుండం నియోజకవర్గంలోని చిరు వ్యాపారులకు అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కల్వచర్ల కృషవేణీ, గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, ఆర్శనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమ్మెతి, కిరన్ జీ, చింటూ, బచ్చాల రాములు, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, శాంత, లక్ష్మి, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో యువకుడి మృతి

- అర్ధరాత్రి బైక్ తో డ్రైనేజీలో పడి దుర్మరణం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో తాత్కాలిక కార్మికుడిగా పనిచేస్తున్న పట్టణానికి చెందిన గోవింద్ అభినవ్(25) అనే యువకుడు బుధవారం అర్ధరాత్రి 11.20 ని,, లకు రెండవ బైపాస్ రోడ్డు బతుకమ్మ తెప్ప వద్ద మురికి కాల్వలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. అభినవ్ గత కొంతకాలంగా బద్ది పోచమ్మ ఆలయంలో పనిచేస్తున్నాడు. అర్ధరాత్రి సంగీత నిలయం బైపాస్ నుండి బ్రిడ్జి వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి గోడను ఢీ కొట్టి డ్రైనేజీలో పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం వేకువజామున డ్రైనేజీలో ఓ వ్యక్తి పడినట్లు గుర్తించిన కొందరు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లిన అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా నాలా



- నాలాపై రోడ్డు వైపు గోడ లేకపోవడంతో ప్రమాదాలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్, బతుకమ్మ తెప్ప వద్ద సుభాష్ నగర్ నుండి మూలవాగు బైపాస్ కి వచ్చే వాహనాలతో పాటు, కోరుట్ల రోడ్డు నుండి బ్రిడ్జి వైపు వచ్చే వాహనాలకు నాలా ప్రమాదకరంగా మారింది. నాలాకు రోడ్డు వైపు రక్షణ గోడ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు సమాంతరంగా డ్రైనేజీ ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈనెల 19న అర్ధరాత్రి వేములవాడ పట్టణానికి చెందిన యువకుడు ఇదే నాళాలలో బైక్ తో పడి మృతి చెందడం జరిగింది. రక్షణ గోడ ఉండి ఉంటే చిన్నపాటి గాయాలతో బయటపడేవాడని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారిన నాలాపై రోడ్డు వైపు రక్షణ గోడ నిర్మించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.
సెకండ్ బైపాస్ లో ప్రమాదకరంగా ఉన్న నాలా ప్రతిసారి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ఇట్టి నాలపై గోడ నిర్మించాలని కోరుచున్నాము

## రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం అచ్చన్న పల్లి, వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, చందుర్తి మండలం మూడపల్లి, ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంబించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.

## మావోయిస్టు నేత హిడ్మాను పట్టుకొని హింసించి చంపారు

- మోడీ, అమిత్ షా దేశంలో హింసాత్మక పాలన చేస్తున్నారు
- మావోయిస్టు నేత హిడ్మా ది బుటకపు ఎన్కౌంటరే
- పోలీసుల పై హత్య నేరం కేసు నమోదు చేయాలి
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 20**
దేశంలో గత ఆరు నెలల నుండి ఆపరేషన్ కగారు పేరుతో బిజెపి ప్రభుత్వం మోదీ అమీత్ షా లాంటి వ్యక్తులు అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించి మావోయిస్టులను చంపడమే లక్ష్యంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారు ఇది ముమ్మాటికి తప్పేనని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఈరోజు విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ మావోయిస్టు నేత హిడ్మా ది బుటకపు ఎన్కౌంటరే ఎందుకంటే ఒక కేంద్ర కమిటీ సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారు అని ప్రశ్నిస్తున్న హిడ్మా తో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను వారి భార్యను మరియు ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారు ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని ఈ సందర్భంగా అడుగుతున్నాను గత మూడు రోజుల కిందట మావోయిస్టు నేత హిడ్మా ను ఎన్కౌంటర్ చేయడం చాలా దురదృష్టకరమని పీడిత ప్రజల కోసం గిరిజన,హరిజనుల కోసం వారికి కనీస కూడు, గుడ్డ,నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా మోడీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్యపై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అడుగుతున్నాం బిజెపి రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందాలంటే మరో ఉద్యమం దేశంలో వస్తే తప్ప ఈ దేశాన్ని కాపాడుకోలేమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హిడ్మా ను కావాలనే పట్టుకొని హింసించి చంపారు,ఇది బిజెపి ప్రభుత్వానికి పీడిత ప్రజల కోసం పనిచేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని వారు ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనమని ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో మోడీ, అమిత్ షా లాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారు,హిడ్మా ది బూటకపు ఎన్కౌంటర్ గా కోర్టులో సుమోటాగా తీసుకొని ఆయా పోలీసు అధికారుల పై కేసులు నమోదు చేయాలని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్కౌంటర్ చేస్తామని అమిత్ షా లాంటి వారు బహిరంగంగా ప్రకటించడంపై సుప్రీంకోర్టు, హైకోర్టులు సుమోటోగా తీసుకొని వీరిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.

## క్రమశిక్షణ, సమగ్రత, అప్రమత్తతతో సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

- జనరల్ అసిస్టంట్ ఆఫీసు ఆర్డర్లు అందజేసిన ఓసి3 మేనేజర్ భారత్ కుమార్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 20:** సింగరేణి సంస్థ ఆర్జి 2 ఏరియా ఓసి3 లో పనిచేస్తున్న ఐదుగురు ఫిమేల్ బదిలీ వర్కర్ లకు గురువారం ఓసి3 గని మేనేజర్ కార్యలయం నందు మేనేజర్ భారత్ కుమార్, పిట్ సెక్రెటరీ మహేందర్, సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్ జనరల్ అసిస్టంట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారికి ఆఫీసు ఆర్డర్లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుత సిఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు సంస్థ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం గత సంవత్సరం అండర్గ్రౌండ్ లో 190, సర్ఫేస్ లో 240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టంట్ గా పదోన్నతి కల్పించి ఊతార్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఆర్జి2 ఏరియా ఓసి3 నందు పని చేస్తున్న '5' ఫిమేల్ బదిలీ వర్కర్ లకు జనరల్ అసిస్టంట్ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టం అని, గతంలో జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందడానికి దాదాపు 8సంవత్సరాలు వేచి చూసేవారని, ఇప్పుడు ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా సంస్థ పదోన్నతి కల్పిస్తుందని అన్నారు. క్రమశిక్షణతో, నిబద్ధత, సమగ్రత, అప్రమత్తతతో, ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. అంతర్గతంగా వచ్చే అవకాశాలను సద్వినియోగ పరుచుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, తద్వారా కుటుంబంలో కూడా ఆర్థికంగా సామాజికంగా స్థిరత్వం పొందాలని హితవు పలికారు. పదోన్నతి నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులు మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా సంస్థలో ఉద్యోగంలో చేరి, ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, మన సంస్థ సిఎండి ఎన్.బలరాం, ఆర్జి2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఉత్తర్వులు అందజేసిన ఓసి3 మేనేజర్ భారత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినిహాయింపు ఇవ్వాలి








**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 20**
టీపీటీఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు -మర్రి అవినాష్ విద్యారంగ సమస్యలు,ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా టిపిటిఎఫ్ జమ్మికుంట, ఇల్లందకుంట మండల శాఖలు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం సేకరించారు. బీఈడీ.టిటిసి చేసిన తర్వాత డీఎస్సీలో పాసై అనేక సంవత్సరాలు గడిచిన తర్వాత టెట్ రాయమనడం అనేది సరైన విధానం కాదని, దాని నుండి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని . విద్యారంగా సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పక్క తోవ పట్టించడానికె ప్రభుత్వాలు టెట్ తీసుకొస్తున్నాయని. ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదని అనేక వ్యత్యాసాలతో పలు యాజమాన్యాలలో వివిధ పేర్లతో చలామణి అవుతున్నా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిని ఒకే గొడుగు కిందికి చేర్చి కామన్ స్కూల్ విధానం, శాస్త్రీయ విద్యా విధానం కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మర్రి అవినాష్ పిలుపునిచ్చారు. ఐదు డిఏ లు పెండింగ్ లో ఉన్నాయి. పి ఆర్ సి ని వెంటనే అమలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో పాత ప్రభుత్వాలు చేసిన విధ్వంసాలను సరి చేయవలసింది పోయి కొత్త ప్రభుత్వం మరిన్ని కొత్త సమస్యలను కొని తెచ్చిపెడుతుంది. పాఠశాలల ను పర్యవేక్షణ చేయడానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారి పోయే ప్రమాదం ఉంది కావున వాటిని వెంటనే రద్దు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ సీనియర్ నాయకులు శ్రీ గుంటి ఎల్లయ్య, శీలం సారభద్రస్వామి జమ్మికుంట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండపాక తిరుపతి, పాక కుమారస్వామి వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు